

**పుదుచ్చేరి ప్రభుత్వం**
**పర్యాటకశాఖ, యానాం**

# ప్రపంచ పర్యాటక దినోత్సవ పోటీల కొరకు యానాం ప్రజలకు ఆహ్వానం

యానాం పురప్రజలకు, **27 సెప్టెంబర్, 2019 శుక్రవారం** పర్యాటక శాఖ, యానాం వారు నిర్వహించబోయే **ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలలో** భాగంగా తలపెట్టిన ఈ క్రింది పోటీలలో పాల్గొనేందుకు ఆహ్వానం పలుకుతోంది. పోటీల వివరాలు, నియమ నిబంధనలను ఈక్రింద పొందుపరచడం జరిగింది.

**1) ఫోటోగ్రఫీ పోటీ :**



- యానాం ప్రాంతమునకు చెందిన పర్యాటక ప్రదేశములను మంచి క్వాలిటీ గల కెమెరాతో ఫోటోతీసి ఎ4 సైజులో కలర్ ప్రింట్‌తో పాటు పెన్‌డ్రైవ్‌తో ఫోటోలు కంప్యూటరులో కాపీ చేయవలసి ఉంటుంది.
- ఫోటోలు స్వయంగా తీసినవి అయిఉండాలి. కాపీ చేసినవి / ఎడిటింగ్ చేసినవి అనుమతించబడదు.
- కంప్యూటర్ ఇంక్‌జెట్ / కలర్ లేసర్ / ఫోటోప్రింట్స్ అనుమతించబడును.
- ఫోటో వెనుక భాగంలో, చిత్రం పేరు పోటీదారు పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ వంటి వివరములు వ్రాయవలెను.
- పోటీలో పాల్గొనే వారు ఒక్కొకరూ గరిష్టంగా 3 ఫోటోల వరకు మాత్రమే ఇవ్వగలరు.
- ఫోటోలతో పాటు పోటీదారు యానాం చిరునామా ధృవపత్ర కాపీను విధిగా సమర్పించాలి (ఆధార్/ఓటర్‌కార్డు మొ॥)
- ఫోటోలను పెన్‌డ్రైవ్‌తో పాటు **25 సెప్టెంబర్, 2019 బుధవారం సాయంత్రం 4 గంటలలోపు** ప్రధానోపాధ్యాయులు, కమలానెహ్రూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు పనివేళల్లో సమర్పించవలెను.
- విజేతలను ఎంపిక చేసి నగదు బహుమతులు ఇవ్వబడును.
- ఇతర వివరములకు **9948274821** నెంబరుకు సంప్రదించగలరు.






**2) యానాం ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు :**

***పోటీలు 3 విభాగాలుగా జరుపబడును.***

1. ప్రైమరీ (1నుండి 5వ తరగతి) — అంశం : **యానాం బీచ్,**
2. హైస్కూల్ (6 నుండి 10వ తరగతి) — అంశం : **యానాం పర్యాటక ఆకర్షణలు**
3. కాలేజ్ (ఇంటర్, ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, డిగ్రీ) — అంశం : **కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి పర్యాటక ఆకర్షణలు**

- యానాం ప్రాంత ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు పాఠశాలలు/ కళాశాలల ప్రధనోపాధ్యాయులు/ ప్రిన్సిపాల్స్ ఒక్కొక్క విభాగం నుండి **ఇద్దరు** ఉత్తమ నైపుణ్యంగల విద్యార్థినీ విద్యార్థులను మాత్రమే ఎంపిక చేసి లెటర్‌తో పాటు పోటీకి పంపవలెను.

పోటీ జరుగు తేదీ & సమయం : ***24 సెప్టెంబర్, 2019 మంగళవారం ఉదయం 9.30 నుండి 11.30 వరకు,***
వేదిక : ***స్థానిక హైస్కూల్ రోడ్డులో గల చిల్డ్రన్స్ ఆడిటోరియం.***



- తగిన సైజులో డ్రాయింగ్ షీట్, రంగులు ఇతర సామాగ్రి విద్యార్థులే తెచ్చుకోవలెను
- విజేతలను ఎంపిక చేసి నగదు బహుమతులు ఇవ్వబడును.
- ఇతర వివరములకు **9440342106** నెంబరుకు సంప్రదించగలరు.

**3) 3 కిలోమీటర్ల మారథాన్ (పరుగు)పోటీ :**

పోటీలో పాల్గొనదలచిన వారు 24 సెప్టెంబర్ 2019 మంగళవారం సాయంత్రం 4 గం॥ల లోపు శారద విద్యానికేతన్ ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు **శ్రీ చింతా వెంకటేశ్వరరావు** గారికి యానాం చిరునామా ధృవపత్ర కాపీ సమర్పించి తమ పేర్లు నమోదు చేయించుకొనవలెను.

పోటీ జరుగు తేదీ & సమయం : ***27 సెప్టెంబర్, 2019 శుక్రవారం ఉదయం 6.30 గం॥లకు***
వేదిక : జి.ఎం.సి. బాలయోగి క్రీడా ప్రాంగణం నుండి పోటీ ప్రారంభించబడును.



- పోటీదారులు పోటీకి తగిన దుస్తులు, షూస్ విధిగా ధరించి పాల్గొనవలెను.
- విజేతలకు నగదు బహుమతులు కలవు
- ఇతర వివరములకు **7382579017** నెంబరుకు సంప్రదించగలరు.

యానాం ప్రజలు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాము.

**- పర్యాటక శాఖ, యానాం**

ఎక్సెల్,యానాం 9133232369